# పిల్లల పిచ్చి

ఉమ· బాల

లోకంలో ఒక్కొక్కళ్లకి ఒక్కొక నైజగుణం వుంటుంది. ఒకళ్ల నైజం ఇంకొకళ్లకి తప్పుగా కనిపిస్తుంది. క్రొత్తగా తలితండ్రులయన ప్రతివారికీ కూడా ఒకే నైజగుణం వున్నట్టుంది. ఈ విషయంలో మాత్రం ఒక జంటకొక జంట ఏమాత్రం తీసిపోరు, ఇంకా ఒకరినిమించి ఒకరు రెండాకులు ఎక్కువ చదివినవాళ్లేగాని.

"విశ్వం, విశ్వం"

పిలుపు ముందు వినిపించుకోకూడదను కున్నాడు, కాని విధిలేక వెనక్కి తిరిగాడు శ్వనాథం. రంగారావు జోరుగా వస్తు న్నాడు. తనకా రోజు స్నేహితుల బారి నుండి తప్పించుకునే అవకాశం దొరకనం దుకు మనస్సులోనే అందరినీ తూర్ణంగా తిటుకుంటూ, ముఖం అదోలా పెట్టుకుని నుంచున్నాడు.

"ఎక్కడికిరా పోతున్నావు?" అని భుజంమీద ఆప్యాయంగా చెయ్యివేస్తూ అడిగాడు.

"పార్కులోకి. ఏం వస్తావా? ఇంకెక్కడికయినా పోవాలా?" ఇంకెక్కడికయినా వెడితే బాగుండునని దేవుడికి మొక్కుకుంటూ అడిగాడు విశ్వం.

"ఎక్కడకీలేదు పద నేనూ వస్తాను."

ఇద్దరూ మౌనంగానే నడక సాగించారు. కాస్సేపు ఊరుకున్నాక రంగారావు ప్రశ్నించాడు.

"ఏరా అలా వున్నావు ?"

"బాగానే వున్నాను" విసుగ్గా జవాబిచ్చాడు విశ్వం.

రంగారావు పరీక్షగా చూశాడు విశ్వం కేసి. అసలువిషయ మేమిటో కనుక్కోలేక మౌనమే ప్రస్తుత కర్తవ్యమని ఊహించి ఊరుకున్నాడు. ఇద్దరూ పార్కులో ప్రవేశించి ఒకమూల బెంచీమీద ఆసీనులయ్యారు. సిగరెట్లు ముట్టించి, వలయాకారంగా వెడుతున్న పొగనుచూస్తూ ఎవరి ఆలోచనలలో వాళ్ళు మునిగిపోయారు. కొంతసేపయాక రంగారావే విశ్శబ్దం భేదిస్తూ అడిగాడు.

[illegible]

"బాగానే వుంది." ఈ సమాధానం వినేసరికి రంగారావుకి కళ్ళుముందుకొచ్చింది.

"అసలు విషయమేమిటో చెప్ప కూడదూ? నీలో నువ్వు కుళ్ళి ఏడవక పోతే?" విశ్వం మాట్లాడకుండా నేలకేసి చూస్తూ వూరుకున్నాడు. పది నిమిషాలు గడిచాక నెమ్మదిగా అన్నాడు "ఈ వేళంతా నాకు విశ్రాంతి లేదంటే నమ్మ"

"ఏం? ఆఫీసువర్కా?"

"సంగతి పూర్తిగా వినరా బాబూ! వివాహం చేసుకోడమనేది మహాతప్పు. ఎటువంటి పరిస్థితులలోనైనా చేసుకోక తప్పక విధిలేక చేసుకున్నా, బిడ్డల్ని కనడం అనే దానికన్నా మించిన మహాపాపం ఇంకోటి లేదు..........."

"ఈ విషయమై నీ అభిప్రాయాలు తరువాత వింటాను. ముందు అసలు విషయంలోకి దిగు." అన్నాడు రంగారావు తనూ, విశ్వంకూడా బ్రహ్మచారులే అవటంవల్ల ప్రస్తుతం బెంగలేదన్నట్టు.

నాకు చంటిపిల్లలంటే మహా రోత, అసహ్యం. మూడేళ్లు దాటితేగాని వాళ్ళని దరికిజేరనీయను. వాళ్లు చేసే చేష్టలు చూస్తూ కూర్చుందుకు ఓపికకూడా నాకులేదు. మా ఆఫీసులోనే రెండవ శెక్షనులో పనిచేస్తున్న సూర్యనారాయణకి, గురుమూర్తికి, జనార్దనాచారికీ ఒకటి రెండు సంవత్సరాలమధ్య పెళ్ళయిందని నీకు తెలుసుగా. వీళ్ళ భార్యలు ముగ్గురూకూడ ఈ ఒకటి రెండు నెలలమధ్య పిల్లల్ని కన్నారు. ప్రథమ సంతానం అందరికీకూడాను. నేనుంటున్న ఇంటాయన వీరాస్వామిగారికి లేక లేక పదేళ్ళకి నిరుడే ఒక మగపిల్లాడు పుట్టాడు. ఇంక నాపాట్లుచూడు, ఆ ఇంటి కెడదామంటేనే భయంగా వుందిప్పుడు. ఆవిడ ఆస్పత్రిలో వుండగానే నన్ను తీసుకెళ్ళి చూపించాడు. రెండో ఆంజనేయ డంటే నమ్మ. సరే అప్పటితో ఊరుకో వచ్చా! అక్కే ఇంటికి వచ్చాక ఆ పిల్లాడు "కేర్" మంటే నన్ను పిలిచి దాని కర్థం చెప్పేవాడు. పిల్లాడు చెయ్యి పైకెత్తితే తనని పిలుస్తున్నట్లు అర్థం చెప్పే దావిడ. పిల్లాడు నవ్వాడని ఒక మాటు, ఒత్తిగిల్లాడని ఒకమాటు, తనని గుర్తించాడని ఒకమాటు నన్ను గదిలో కూర్చోనివ్వకుండా ఈడ్చుకుపోయేవాడు. ఇంక ఆవిడ తన కొడుకుని గురించి తను తీసుకుంటున్న జాగర్త మొదలైనవన్నీ ఏకరువు పెట్టేది. అన్నింటికీ గంగిరెద్దులా తలూపేవాడిని చేసేది లేక. నేను వీధిలోకి వెడదామని ఇస్త్రీ మడతలుతీసి కట్టుకుంటే, ఆ కుజాణ్ని నాకెత్తి నెత్తేశేవాడు. మర్యాదకి భంగమని ఏం చెయ్యలేక ఊరుకునే వాడిని. ఆ శిశువు నా బట్టలు పాడుచేస్తే వాడేదో ఘనకార్యం చేసినట్టు పకపక నవ్వుతూ, నా అవస్థ ఏమాత్రం చూడకుండానే వాడిని తీసుకుని లోపలికి ఉడాయించేవారు ఆ తల్లిదండ్రులు. నేను లోపలికిపోయి చచ్చినట్టు ఆ జతమార్చి కొత్తది వేసుకుని బయలుదేరేవాడిని. వాడికి పాకడం, నడకా వచ్చినప్పటినుండీ నా అవస్థ మరీ అధ్వాన్నంగావుంది. గదిలో నీళ్లు, సిరా, పాలు పారబోయటం, కాగితాలు చింపటం, పుస్తకాలు చింపటం; గది మారుద్దామంటే, అన్ని సౌకర్యాలు వుండీ, తక్కువ అద్దెలో ఆఫీసుకు, బజారుకు, దగ్గిరగా ఇంకోగది దొరకదు.


## నపుంసక తైలం

అంగనరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లుప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0

కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది.

**డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,**

మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-దక్కన్

శిరోజముల సౌందర్యాభివృద్ధికి

కాష్మీర్-కుసుమ్

ఇష్టమైన మూనెలో నానబెట్టుడు.

సుగంధ దర్మరక్షణ మలామ్

సాంటలక్స్

దురద, గజ్జలు, కాల్లు, మొటిమలకు

ప్రేమలీలా

ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు.

బ్రాంచి: విజయవాడ.

సంవత్సరమైనా అవస్థ ఇలా వుంది. ఇంక మా మిత్రత్రయం, వారం రోజులయి తమ పిల్లలని చూడటానికి రమ్మని ఆహ్వానిస్తూ వచ్చారు. తాము తండ్రులైనందువల్ల ఏదో ఘనకార్యం నెరవేర్చినట్టు, బ్రహ్మచారినైన నాకు అందులోని, ఆనందం ఏమీ తెలియదన్నట్టు, మాట్లాడుతూ వచ్చారు. నే నూరుకున్నాను. కాని వాళ్ళూరుకుంటేనా? ఈవేళ ఆదివారం. శెలవు. ప్రొద్దున్న 7 గం॥ మొదలు ఒక్కొక్కడే వచ్చి నన్ను వాళ్ళింటికి లాక్కుపోయి ఆ పసికందుని చూపించి ఆ పిల్లచేసే ప్రతీ చేష్టకీ అర్థం చెబుతూ వచ్చారు. ఆ పిల్ల ముఖంలో ఎంత తేజస్సువుందో గమనించమనేవారు. ప్రతీ పిల్లా పుట్టేసరికి రెండు మూడు పౌన్లుంటే ఆపిల్ల బరువు తొమ్మిది పౌన్లుట - ఇంతలోనే ఆయన గృహిణి వచ్చి పదమూడు పౌన్లంది. కాదు తొమ్మిది అనే నాకు జ్ఞాపకమని అయనన్నాడు. కాదు తను స్వయంగా తూనిక వేస్తూంటే చూశాననీ 13 పౌన్లనీ ఆ[illegible]ంది. చివరకు తగవులాడుకుని దామాషాకట్టి పదకొండు పౌన్లని రాజీకివచ్చారు. గురుమూర్తి దంపతుల ఈ వాదనంతా నా ఎదురుగానే. ఆ శిశువు 9 అయితేనాకేం, లేక 90 అయితే నాకెందుకుచెప్పు? ఆ పిల్ల తెలివితేటలు ఎంత గొప్పవో జాగర్తగా వర్ణించారు. సరిగ్గా ఆకలయే టయిముకి ఎలా ఏడుస్తుందో, దాని ప్రత్యేకతా, మిగతా సమయాల్లో ఏడుపు, తండ్రిని చూసేసరికి ఎలా నవ్వుతుందో, ఎలా చేతులందిస్తుందో, తల్లి ఆ పసికందుగూర్చి ఎంత అసమానమైన జాగర్త తీసుకుంటుందో చెప్పారు. మొత్తం మీద నా చెవులు వర్ణనలతో గింగుర్లెత్తి, పూర్తిగా ఇంకోశబ్దానికి అతీతాలయిపోయాయి. ఇంతటితో ఆగిపోతే బాగుండును. రోజూ సాయంకాలం ఒకసాటు వచ్చి నేనాపిల్లదర్శనం చేసుకుని, ఆ పిల్ల ఆరోజు క్రొత్తగా నేర్చుకున్న విద్యలనులపండువగా వీక్షించిపోవాలట. లేకపోతే ఊరుకోరట. ఈ విషయంలో నా స్నేహధర్మం చూపమంటారు వీళ్లు.

"ఇంక జనార్దనాచారి అంటాడు. 'ఒరేయి, ఒకపిల్లాడు లేకపోతే ఏదో వెలితిగా కనిపిస్తుందిరా జీవితం.' నే నుండబటలేక 'ఏడిశావు. ఇప్పటికే 360 మిలియన్ల ఖనాభాతో చస్తూవుంటే ఇంకా పిల్లలొకటి' అన్నాను. 'బ్రహ్మచారిగాడివి నీకేం తెలుస్తుంది? నువ్వేం సజెషన్సు ఇవ్వకు. చెప్పింది జాగర్తగా విని వంటబట్టించుకో. మేము అనుభవజ్ఞులం' అని సంస్కృతం ప్రారంభించాడు నా దగ్గర. దాంతో నేనో సలాముకొట్టి ఊరుకున్నాను.

"ఇంకా సూర్యనారాయణ పిల్లలపోషణ మీద మూడు డజన్ల పుస్తకాలు చదివి వినిపించాడు. ఈవేళ ఇంకా ఏవోకొన్నాడు. అవి రేపు చదివి వినిపిస్తాడట. ఆఫీసునుండి తనతో నే వాళ్లింటికి తీసుకెడతాడట. ఇదంతా ముందు, ముందు నాకుపయోగిస్తుందిట. అంతా నా బాగుకోసమేట, వాడు పడే తంటాలన్నీ. నాకు లేనిబాధ వీళ్ళకెందుకో నా కర్థంకాలేదు. ఆ కొడుక్కి ఇంకా నెలనిండలేదు, వాడు పట్టి రౌడీ అయిపోతున్నాడురా అంటాడు. 'నీ ముచ్చట బాగుంది లేరా బాబు' అనుకున్నాను మనస్సులోనే.

"ఇలాగ నాఅవస్థ నాకే అర్థంకాకుండా తయారయింది. ఒకళ్ళుకాదు, ఇద్దరుకాదు రోజుకి నలుగురు పిల్లల్ని ఎలాగ భరించడమా అని బెంగపట్టుకుందిరా మహాప్రభూ! నాకు ఇదొక దినదినగండంగా పరిణమించింది. ప్రతి ఇంట్లోనూ ఇదెక్కడి పిచ్చి దాపరించింది? తమకి ముద్దైతే ముద్దెట్టుకోవాలి కాని ఇతర్లమీదకూడా రుద్దడం ఏం బాగుంది? నీపేరు ఎప్పుడూ చెప్పుకుంటానుగాని నాకీ అవస్థ తప్పేమార్గం చూపిద్దూ."

అంతా విని రంగారావు పకపక నవ్వాడు. విశ్వం మహాకోపంతో ఉరిమిచూశాడు. "నాస్థితి నీకు నవ్వులాటలాగకనిపిస్తోందా?"

"అబ్బే కాదురా! శాంతించు. మొన్నటిదాకా నేనూ నీలాగే బాధపడ్డాను. ఆఫీసులో క్రొత్తగా ఎవడికి పిల్లపుట్టినా నన్ను తీసుకెళ్ళి చంపేవాడు. వాళ్ళకి బహుమానాలు తీసుకెళ్ళడమే కాక, వాళ్ల వర్ణనలు వినడం, ఒకరోజు రెండురోజులు కాదు రోజూ బలవంతపు బ్రాహ్మణార్థం అవడంతో నాకూ నీలాగే మతిపోయింది. అప్పుడు బుఱ్ఱకి కొంచెం పనిచెప్పాను. ఏం చేశానో తెలుసా?"

"చెప్పరా! చంపక నేనూ బ్రతికి బయటపడతాను."

"ఏంలేదురా! వెళ్ళినప్పుడల్లా ఆ తల్లిదండ్రులు చూడకుండా వాడి పిర్రగిల్లేవాడిని. దాంతో ఆ శిశువు నన్ను చూసినవెంటనే 'కేర్' మని ఏడ్చేసేది. బస్! ఇక చూసుకో మరి నన్నెవరూ పిలవడమే మానేశారు.

"బలే! భేషయిన ఉపాయంరా! బ్రతికాను. ముందు మా యింటాయనకొడుకుని వదుల్చుకోవాలి. ఆతరువాత మిగతావాళ్ళు ఒక్కొక్కరే. చాల కృతజ్ఞుడనురా భాయి. పద. పద. ఈవేళ నీకు మద్రాసోపేతంగా భోజనంపెటిస్తాపద. ఆతరువాత సినిమా." అని విశ్వం ఆనందం పట్టలేక గంతులేస్తూ రంగారావుని చెయ్యిపుచ్చుకుని ఈడ్చుకుపోయాడు మోడరన్ కేఫ్ కెసి. ★


ఒక గంటలో యౌవ్వనము

కామస్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. నిరాశచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0.

మదనమంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడు. మద్రాసు-1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడ్డు
వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-టంకురోడ్డు.
ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లుకావాలి



కడుపులోని అస్వస్థతకు




ఈనోస్ ఫ్రూట్ సాల్ట్

తాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును.

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టర్డు ట్రేడ్ మార్కులు